క్లుప్తంగా

విద్యుత్ తీగలకు మరమ్మతులు


విద్యుత్ తీగలను సరిచేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడు గ్రామంలోని పంట పొలాల్లో విద్యుత్ తీగలకు మంగళవారం సిబ్బంది మరమ్మతులు చేశారు. ఈనెల 9న సాక్షి దినపత్రికలో 'పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏఈ పుణ్యకోటి సిబ్బందితో విద్యుత్ తీగలకు మరమ్మతులు చేయించారు. రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి


మాట్లాడుతున్న ఏఆర్వో హుస్సేన్

పిచ్చాటూరు: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు సెక్టోరియల్ అధికారులు ఎన్నికల్లో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని ఏఆర్వో హుస్సేన్ సాహెబ్ ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులతో ఏఆర్వో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సెక్టోరియల్ అధికారికి 5 నుంచి 10 పోలింగ్ బూత్‌లను కేటాయించామన్నారు. కేటాయించిన పోలింగ్ బూత్‌లను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించాలని ఆయన చెప్పారు. సెక్టోరియల్ అధికారులు సంజీవరెడ్డి, యుగంధర్ రాజు, రాధిక, పూర్ణిమ పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు


రాజానగరంలో కొలువుదీరిన సీతారామలక్ష్మణఆంజనేయస్వామి

పిచ్చాటూరు: మండలంలోని రాజానగరంలో వెలసియున్న కోదండరామాలయంలో నేటి నుంచి నవమి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈఓ లత తెలిపారు. 11 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో రోజూ శ్రీరాముల వారి వాహన సేవలు, ప్రత్యేక అభిషేక పూజలు, ఊంజల్ సేవ, కల్యాణోత్సవం, స్వామివారి పట్టాభిషేకం, చివరిరోజు వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

కీళపూడిలో నేడు కల్యాణం

కీళపూడిలో వెలసియున్న షిర్డీ సాయిబాబా ఆలయంలో రాముల వారి కల్యాణం బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఆలయ అర్చకులు కల్పన తెలిపారు.

స్ట్రాంగ్‌రూంకు చేరిన ఈవీఎం, వీవీ ప్యాట్లు



సత్యవేడు: పార్లమెంటు ఎన్నికలకు అవసరమైన ఈవీఎం, వీవీ ప్యాట్లు స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూంకు మంగళవారం సాయంత్రం చేరాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేపీ. నరసింహులు, పుత్తూరు డీఎస్పీ వై.శ్రీనివారావు, తహసీల్దార్ రామాంజనేయులు, వివిధ పార్టీ నేతలు కే.శ్యాంప్రసాద్‌రెడ్డి(వైఎస్సార్‌సీపీ) ప్రతాప్(బీజేపీ) రమేష్(సీపీఎం) సమక్షంలో స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం


అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

సత్యవేడు: ఇళ్లల్లో గ్యాస్ సిలిండర్ల వల్ల జరిగే అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సత్యవేడు అగ్నిమాపక కేంద్రం అధికారి పి.రాజయ్య మహిళలకు సూచించారు. మంగళవారం దేవాంగపురం, పల్లాపు వీధుల్లో గ్యాస్ లీకై ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలను అరికట్టడంపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలచే డెమో నిర్వహించారు. కార్యక్రమంలో ఫైర్‌మన్‌లు నరేష్, రవికుమార్, ఎల్ఎఫ్‌లు పిచ్చాండి, ప్రసాద్, డీఓపీలు జి.సుబ్రమణ్యం, గోవిందరాజులు, ఎస్.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజారంజక పాలన

శ్రీకాళహస్తి: సంక్షేమం, అభివృద్ధి, సంక్షేమ పాలన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 28 నుంచి 31వ వార్డు వరకు ఆయన పర్యటించారు. మిట్టకండ్రిగ, హౌసింగ్‌బోర్డు కాలనీ, బృందావన్ కాలనీ, రైల్వేస్టేషన్, ఏపీ సీడ్స్ సర్కిల్, పొన్నాలమ్మగుడి, శ్రీరామ్ నగర్‌కాలనీ(షిర్డీసాయి వీధి), ప్రధాన రహదారి మీదుగా పాదయాత్ర సాగింది. ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అర్హులైన వారందరికీ నేరుగా వారి ఖాతాల్లోకే జమయ్యే విధంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో పల్లెముంగిటకే పాలన అందిస్తూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు. కరోనా కష్ట కాలంలో కూడా క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాల లబ్ధిని అందించారని పేర్కొన్నారు. పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే అందాయని ఆయన తెలిపారు. సంక్షేమ ఫలాలు అందుకున్న జనం జగనన్న వెంటే ఉన్నారని పేర్కొన్నారు. జగనన్నకు వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు హత్యా రాజకీయాలకు కూడా దిగడం నీచాతినీచమని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కోకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని పేర్కొన్నారు.

ఐదేళ్లు ప్రజల వెంటే

తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి శ్రీకాళహస్తిలోనే అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఐదేళ్ల కాలంలో చేసి చూపించినట్లు పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు పారిపోతే తాను ప్రాణాలకు తెగించి అనేక సహాయ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. రూ.కోట్లు వెచ్చించి మందులు, విటమిన్లు, నిత్యావసరాలు, పండ్లు, కోడిగుడ్లు అందించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, జయగోపాల్, మల్లికార్జునగౌడ్, నాని, జయదేవన్ గిరి, శంకరయ్య, మునిబత్తెయ్య, మురళీకృష్ణ, సదాశివరెడ్డి, వెంకట్రావ్ గౌడ గోపి, సతీష్, ఆంటోని, సునీల్, రెడ్డిపల్లి మురళి, జయరామ్ యాదవ్, సునీల్, వెంకీ, కన్నయ్య, వేలు, ఆంటోని, సతీష్, బుజ్జిరెడ్డి, ముత్తు, మధురెడ్డి, కార్తీక్, హేమంత్, చందు, అనిల్ , శ్రీరాములు, సాయిరెడ్డి, సందీప్‌రెడ్డి మురళీకృష్ణారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఢిల్లీబాబు పాల్గొన్నారు.


ప్రచారంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


ఎమ్మెల్యే మధు, ఎమ్మెల్సీ సిపాయికి ఆత్మీయ స్వాగతం


వార్డు ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలోకి గాజులమండ్యం యువత


గాజులమండ్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: మండలంలోని గాజులమండ్యంలో 30మంది యువకులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి ఎన్నికల ప్రచారంలో వారంతా పార్టీలో చేరారు. కండువాలను కప్పి వారిని ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ప్రకాష్, ప్రశాంత్, హేమావతి, భాస్కర్, నిహా ర్, పవన్, శేఖర్, మణి, కిరణ్, మురళి, సంపత్, సాయి, రాకేష్, సురేందర్, చెంచు, యుగంధర్, నరేందర్, బ్రహ్మయ్య, మణి, వంశీ, గణేష్, మధు, శశి, అనిల్, కుమార్, హరిప్రసాద్, తులసి, సాయికృష్ణ, ఉదయ్, సుధీర్, చక్రవర్తి, మణికంఠ, శశిధర్ ఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన, శ్రీకాళహస్తి నియోజకవర్గవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన సేవలకు ఆకర్షితులై తామంతా వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, సర్పంచ్ గంగారి రమేష్, ఎంపీటీసీ సభ్యుడు జువ్వల ధనంజయరెడ్డి,జువ్వల దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

హంసవాహనంపై అగస్త్యేశ్వరుడు



నారాయణవనం: సముదాయం గ్రామంలో టీటీడీ అనుబంధ మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి హంసవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం 10 గంటలకు అర్చకులు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం పూజలను అందుకున్న ఉత్సవమూర్తులు సుందరంగా అలంకరించుకుని హంస వాహనాన్ని అధిరోహించి పురవీదుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జిత అధికారి భరత్, అర్చకులు రమేష్ గురుకళ్, గౌతం గురుకళ్ పాల్గొని పర్యవేక్షించారు.

శ్రీరామనవమికి ఆలయాల ముస్తాబు


సారె సమర్పిస్తున్న ఈఓ నాగేశ్వరరావు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలోని పలు రామమందిరాలు శ్రీరామనవమికి ముస్తాబయ్యాయి. అందులో భాగంగా మందిరాలకు వెల్ల వేసి సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీపాలంకరణలు చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పట్టాభి రామాలయంలో ఏర్పాట్లను ఈఓ నాగేశ్వర రావు పరిశీలించారు. పలు రామాలయాలకు ముక్కంటి ఆలయం తరఫున సారె సమర్పించారు.

రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం



శ్రీకాళహస్తి : మండలం కాపుగున్నేరి సమీపంలో రైలుపట్టాలపై వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. రేణిగుంట రైల్వే ఎస్ఐ రవి కథనం మేరకు రైలు పట్టాలపై ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం అందడంతో రైల్వే హెడ్ కానిస్టేబుల్ నరసింహులు యాదవ్ సిబ్బందితో కలిసి వెళ్లి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. మృతుడు పారిశ్రామివాడలోని కర్మాగారంలో పని చేసే ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. అతని శరీరం రెండు భాగాలుగా తెగి పడి ఉండడాన్ని బట్టి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవి చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు రేణిగుంట రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలు

రేణిగుంట: ఐదేళ్ల జగనన్న పాలన పేదల సర్వతోముఖాభివృద్ధికి తార్కాణమని, సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పంచాయతీ జీవాగ్రం, బాలాజీనగర్‌లో ఆమె మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గజమాలలు, హారతులతో ప్రజలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల పాలనలో నవరత్నాలు రూపంలో అందిన లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అర్హతే ప్రామాణికంగా నేరుగా నగదు పేదల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. నవరత్నాలు, ప్రభుత్వ సాయం పొందిన ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన శైలిలో మార్పును తీసుకొచ్చారని గుర్తు చేశారు. గతంలో గెలిచిన వారంతా ఎన్నికలయ్యాక పక్క రాష్ట్రాలకు వెళ్లి వారి సొంత వ్యాపారాలను చూసుకునే పరిస్థితే ఉండేదని, నియోజకవర్గ ప్రజలకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మళ్లీ ఎన్నికలకు ముందు వచ్చి ఏవేవో మాయమాటలు చెబుతూ ప్రలను మభ్యపెడుతూ ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఎవరు తమకు అందుబాటులో ఉన్నారో ఆలోచించి మరోసారి ఎమ్మెల్యేగా మధుసూదన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జువ్వల ధనంజయరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సి.తిరుమలరెడ్డి, నాయకులు పన్నీరు కాల్వ శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పవన్, విజయకృష్ణ మండల్, శివ, రాజారెడ్డి, మణికంఠరెడ్డి, ద్రాక్షాయణి, బెనర్జీ, ఎంపీటీసీ శశికిరణ్, ఆనందరావు, జాన్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, మండల నాయకులు పాల్గొన్నారు.


బాలాజీనగర్‌లో ఓట్లను అభ్యర్థిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

పథకాలు అందాలంటే మళ్లీ జగనే రావాలి


కోమటిగుంటలో ప్రచారం చేస్తున్న నూకతోటి రాజేష్

సత్యవేడు: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. మంగళవారం సత్యవేడు పంచాయతీలోని కోమటిగుంట, దళవాయి అగ్రహారం, దళితవాడ, అరుంధతి వాడ, పల్లాపు, దేవాంగపురం, జయరాంబత్తుడు వీధుల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన పార్టీ నేతలతో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అదనంగా మరిన్ని పథకాలు అందాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. జరగనున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు దళితవాడలో నడివీధి గంగమ్మను దర్శించుకుని పూజలు చేశారు.

టీడీపీకి ఓటేస్తే కష్టాలే..

గత టీడీపీ పాలనలో 600కుపైగా హామీలిచ్చిన చంద్రబాబునాయుడు ఏ ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్న చంద్రబాబు అండ్ కోను నిలదీయాలని కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలన్నారు. పార్టీ తాడిపత్రి పరిశీలకుడు బీరేంద్రవర్మ, మండల కన్వీనర్ కె. సుశీల్‌కుమార్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ నిరంజన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి. సోమశేఖర్, జిల్లా మహిళా నాయకురాలు మస్తానీ, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ షీలా, వైస్ ఎంపీపీలు వెంకటరత్నం, గురుప్రసాద్, రాబర్ట్, నేతలు పగడాల రమేష్, జీవయ్య, సెంథిల్, కె. శ్యాంప్రసాద్‌రెడ్డి, వంశీరెడ్డి, గోవిందస్వామి, జె.రాబిన్, నాగరాజు, పళణి, ఎంపీ రవి, జోసఫ్, కేఎం సురేష్, సచివాలయ కన్వీనర్ ఎం. మునీశ్వరయ్య, చెంచు కృష్ణయ్య, సుగుణ, అల్బర్ట్లు, సోము, మదన్, సురేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.


సత్యవేడులో కూరగాయల వ్యాపారులను ఓట్లు అభ్యర్థిస్తున్న రాజేష్

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని కందాడు పంచాయతీ సదాశివపురానికి చెందిన పలువురు టీటీడీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి కార్యాలయంలో ఏర్పేడు మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, శేఖర్‌రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు జనార్దన్‌రాజు, భక్తవత్సల రాజుతోపాటు మరో పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరినట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, మణిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ వేధింపులతోనే రాజీనామా


రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు


తూకివాకంలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

- టీడీపీ అండ్ కో వ్యాఖ్యలపై నిరసన
- వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

ఏర్పేడు: మండలంలోని కందాడు సచివాలయ పరిధిలోని 16 మంది వలంటీర్లు మంగళవారం తమ గౌరవ ఉద్యోగానికి రాజీనామా చేశారు. నందిని, పార్వతి, వెన్నెల, హారిక, భార్గవి, విజయ్‌కుమార్, శాంతి, సుశీల, మునిరాజమ్మ, శారద, అనసూయ, కళావతి, హిమబింధు, మునెయ్య, ఉదయ్, సిద్ధార్థ స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి భానుప్రకాష్‌కు అందజేశారు. టీడీపీ, జనసేన నాయకులు వలంటీర్ల సేవలపై అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. తమపై టీడీపీ, జనసేన దిగజారుడు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్న విజయం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. జగనన్నను మళ్లీ సీఎంగా, ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించుకుంటామని చెప్పారు.

21మంది వలంటీర్ల రాజీనామా

రేణిగుంట: మండలంలోని తూకివాకం సచివాలయం–1,2 పరిధిలో 21మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. సచివాలయానికి చేరుకుని తమ రాజీనామా పత్రాలను ఇన్‌చార్జి కార్యదర్శి కవితకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు, జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్ తమపై తొలి నుంచి కక్షపూరితంగా వ్యవహరిస్తూ కించపరుస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లూ విమర్శించి అధికారం కోసం చంద్రబాబునాయుడు వలంటీర్లకు రూ.10వేలు వేతనం ఇస్తానని చెప్పడాన్ని ఎవ్వరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. తామంతా జగనన్న సైనికులుగా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

వ్యక్తిగత దూషణలకు దిగితే ఖబడ్దార్


మాట్లాడుతున్న హరీష్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ఏ పార్టీతో సంబంధం లేని సామాను శ్రీధర్‌రెడ్డిపై శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని శ్రీధర్‌రెడ్డి యువత హెచ్చరించింది. పట్టణంలోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏ పార్టీతో సంబంధం లేని శ్రీధర్‌రెడ్డిపై బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యక్తిగత దూషణకు దిగుతున్నారన్నారు. ప్రతి కుటుంబంలో సమస్యలు ఉంటాయని, దాన్ని రాజకీయాలకు ముడిపెట్టి లబ్ధి పొందాలని చూస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఆయన తమ్ముడు హరినాథరెడ్డి మరణించినపుడు సామాను శ్రీధర్‌రెడ్డి పాల్గొని సానుభూతి తెలిపారన్నారు. కుటుంబసమస్యలు ఉంటే ఆయన పరిష్కరించుకుంటారని, వాటిని రాజకీయ లబ్ధి కోసం వాడితే ఖబడ్దార్ సుధీర్‌రెడ్డి అని హెచ్చరించారు. క్రీడాకారులు, పేదవారిని ఆయన ఆదుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో గెలవాలనుకుంటే మీరేం చేస్తారో ప్రకటించి ఓట్లు అడగాలని హితవు పలికారు.

నేడు రాజేష్ ఎన్నికల ప్రచారం

వరదయ్యపాళెం: మండలంలో బుధవారం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు యానాదివెట్టు గ్రామ పంచాయతీ నుంచి ప్రారంభమై కోవూరుపాడు, పెద్ద పాండూరు, తొండంబట్టు, కంచరపాళెం గ్రామ పంచాయతీల్లో ఇంటింటా ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రచారంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.